క్లుప్తంగా

ఫ్యాన్ గుర్తుకే ఓటు వేద్దాం

కోసిగి: ఈనెల 13న జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని వైఎస్సార్ సీపీ నాయకుడు మల్లికార్జున గౌడ పిలుపునిచ్చారు. శనివారం డి.బెళగల్ గ్రామంలో ఉపాధి కూలీలు పని చేసే ప్రదేశానికి వెళ్లి ఈవీఎంతో ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. . కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు రవిగౌడ, ఈరన్న గౌడ, బజారి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నడ్డా ప్రసంగం అర్థంగాక వెనుదిరిగిన ప్రజలు



సభ నుంచి జనం వెళ్లిపోవడంతో ఖాళీగా కుర్చీలు

ఆదోని రూరల్: బీజేపీ జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదోనిలో పర్యటించారు. ఈ మేరకు ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. అయితే వివిధ గ్రామాల నుంచి, వార్డుల నుంచి బీజేపీ, టీడీపీ, జనసేన కార్యకర్తలు, అభిమానులను బలవంతంగా సభకు తరలించారు. మధ్యాహ్నం నుంచి 4 గంటల వరకు సభా ప్రాంగణంలో ప్రజలు వేచి ఉన్నారు. ఆయన రాగానే ప్రసంగం మొదలుపెట్టగా ఆ ప్రసంగం అర్థంగాక, టీడీపీ, జనసేన కార్యకర్తలు , అభిమానులు మధ్యలోనే జారుకున్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

గోనెగండ్ల : మండల కేంద్రం గోనెగండ్లలోని మండల పరిషత్ ప్రాథమిక (బస్టాండ్) పాఠశాలలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఎంపీడీఓ సోనిబాయి శనివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

సంక్షేమానికే పట్టం కట్టండి



అక్కా చెల్లెమ్మలను ఓట్లు అభ్యర్థిస్తున్న వై.ప్రదీప్‌రెడ్డి

పెద్దకడబూరు : మరోసారి సంక్షేమానికే పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యుడు వై.ప్రదీప్‌రెడ్డి కోరారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా వై.ప్రదీప్‌రెడ్డి మండల పరిధిలోని హెచ్.మురవణి, దొడ్డిమేకల, గంగులపాడు, రాగిమాన్‌దొడ్డి, హనుమాపురం, కొత్తగొల్లలదొడ్డి గ్రామాలలో శనివారం రోడ్డుషో చేపట్టారు. పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి పురుషోత్తంరెడ్డి, మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రవిచంద్రరెడ్డి, ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయ కమిటీ సభ్యుడు విజయేంద్రరెడ్డి పాల్గొన్నారు.

ఓటుహక్కుపై వినియోగంపై ప్రదర్శన

ఆదోని టౌన్: ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై శనివారం స్వీప్ ఆధ్వర్యంలో ఓటుహక్కుపై పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు.ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలి, ఈవీఎంల వాడకం, ఓటువేసే విధానం తదితర వాటిపై శ్రీనివాసభవన్, వన్‌టౌన్, షరాఫ్‌బజార్, రోషన్‌లాడ్జ్, భీమాస్ సర్కిల్ మీదుగా తిరిగి మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు.

హాలహర్విలో చోరీ

నందవరం : మండలంలోని హాలహర్వి గ్రామంలో వేకువజామున మూడు ఇళ్లలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన హరిజన జయన్న కుటుంబ సభ్యులు నిద్రిస్తుండగా దొంగలు ఇంట్లో చొరబడి ట్రంకు పెట్టెను ఎత్తుకెళ్లారు. పెట్టెను పగులగొట్టి ముళ్లపొదల్లో పాడెసి, అందులో రూ.50 వేలు నగదు, 16 తులాల వెండి కాళ్ల కడియాలు, మెట్టలు తీసుకెళ్లారు. అదే గ్రామానికి చెందిన జగన్నాథ్‌రెడ్డి ఇంట్లో బీరువాను పగులగొట్టి రూ.7.5 లక్షల నగదు, 9 తులాల బంగారు ఆభరణాలు దోచుకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు.

హోరెత్తిన ప్రచారం



కాత్రికిలో సర్పంచ్, నాయకులు ప్రచారం

కౌతాళం: మండలంలో శనివారంప్రచారం హోరెత్తింది. ప్రతి గ్రామంలో నాయకులు ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కౌతాళంలో సర్పంచ్ పాల్‌దినకర్, మాజీ సర్పంచ్ అవతారం, యువ నాయకులు దాట్ల సుబ్బారాజు, రాఘవేంద్రరెడ్డిల ఆధ్వర్యంలో, కాత్రికిలో సర్పంచ్ వెంకప్ప, గ్రామ ఇన్‌చార్జి నాగభూషణ్‌గౌడ్, నదిచాగిలో ఎంపీటీసీ లింగన్నగౌడ్, హాల్విలో బసవప్రభు, కామవరంలో మహేంద్రరెడ్డి, ఉరుకుందలో ట్రస్టుబోర్డు చైర్మన్ నాగరాజ్‌గౌడ్, బాపురంలో గురునాథ్‌రెడ్డి, రౌడూరులో ప్రచారం చేపట్టారు.



కౌతాళంలో..

సంక్షేమాభివృద్ధిని మరోసారి ఆదరించండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, పక్కన ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య

ఆదోని టౌన్: ఐదేళ్లలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయని, అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేశామని, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేసుకునే బాధ్యత మనందరిపై ఉందని, ఇందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి కోరారు. శనివారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదోని మున్సిపాలిటీ చరిత్రలో నేటివరకు ఎవరూ చేయలేనంతగా అభివృద్ధి చేశామని చెప్పారు. కోట్లాది రూపాయలను ఖర్చు చేసి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. అభివృద్ధిని చూసి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఎంపీగా బి.వై.రామయ్య, ఎమ్మెల్యేగా సాయిప్రసాద్ రెడ్డి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జగనన్న ప్రభుత్వంలో పేదలకు అన్ని వసతులు సమకూర్చామన్నారు. నాడు–నేడు కార్యక్రమం కింద ప్రభుత్వ ఆస్పత్రులు, సర్కారు బడులు ఎంతో అభివృద్ధి చెందాయని తెలిపారు. నవరత్నాలు–అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా నిరుపేదల సొంతింటి కల నెరవేర్చామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, ఎంపీ అభ్యర్థి బి.వై.రామయ్య, శ్రీశైలం ట్రస్టు బోర్డు డైరెక్టర్ విరూపాక్షయ్యస్వామి పాల్గొన్నారు.

ఆదోని రూరల్: బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి కుట్రలను తిప్పి కొట్టాలని, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ సీఎంగా జగనన్నే కావాలని, ప్రజల మద్దతు జగనన్న వైపే ఉందని, ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ప్రజా ప్రభుత్వాన్ని నెలకొల్పుదామని ఆదోని ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సాయిప్రసాద్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి బి.వై.రామయ్య పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని 104 బసాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్‌పై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.



104బసాపురంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి బి.వై.రామయ్య

ప్రజల దీవెనలతో విజయం సాధిస్తా

- ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి
- మంత్రాలయంలో రోడ్‌షో



రాఘవేంద్రసర్కిల్‌లో జనవాహిని మధ్య రోడ్డు షో

మంత్రాలయం : ప్రజల దీవెనలతో నాల్గవసారి విజయం సాధిస్తానని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మంత్రాలయం మండల కేంద్రంలో ఎమ్మెల్యే రోడ్డు షో నిర్వహించారు. స్థానిక ప్రాథమిక సహకారం సంఘం నుంచి రాఘవేంద్రపురం, రాఘవేంద్ర సర్కిల్, శ్రీమఠం ప్రధాన ముఖద్వారం గుండా రోడ్డు షో చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులు ఉన్నంత కాలం తన విజయాన్ని అడ్డుకోలేరని స్పష్టం చేశారు. టీడీపీ సూపర్ సిక్స్ మేనిఫెస్టోను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. కేవలం అధికారం యావతోనే చంద్రబాబు కూటమితో పోటీకి సిద్ధపడ్డారని ఆరోపించారు. స్థానిక టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి బీసీలంతా ఏకం కావాలని పిలుపునివ్వడం విడ్డూరకరమన్నారు. నాకు ఎలాంటి కులమత బేధాలు లేవని, సర్వమతాల ప్రజలు నా శ్రేయోభిలాషులేనని చెప్పారు. తనపై నమ్మకం ఉండటంతో మూడు పర్యాయాలు గెలిపించారని గుర్తు చేసుకున్నారు.

మంత్రాలయంలో అభివృద్ధి

మంత్రాలయం మండల కేంద్రంలోని రాఘవేంద్ర పురంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామని, దాదాపు 900కు పైగా ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. జగనన్న నవరత్నాలతో ప్రతి ఇంటికి మేలు జరిగిందని, ప్రజలు సైతం అదే విశ్వాసంతో ఈసారి అఖండ మెజారిటీతో తమ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారని ఆకాంక్షించారు. పార్టీ మండల కన్వీనర్ జి.భీమారెడ్డి, మహిళా నాయకురాలు ప్రియాంకరెడ్డి, కుమారిరెడ్డి, సర్పంచు తెల్లబండ్ల భీమయ్య, ఉప సర్పంచు హోటల్ పరమేష్, వైస్ ఎంపీపీ రాఘవేంద్ర, నాయకులు జనార్దన్‌రెడ్డి, దశరథరెడ్డి, పెట్రోలు బంకు శీను, మల్లికార్జున, గోరుకల్లు కృష్ణస్వామి, శివకుమార్, బొంబాయి శివ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



వేముగోడులో ప్రచారం చేస్తున్న నాయకులు

గోనెగండ్ల : వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ శనివారం మండల కేంద్రం గోనెగండ్ల పాటు వేముగోడు తదితర గ్రామాల్లో బూత్ కమిటీల ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికలలో మాట ఇచ్చి నిలబెట్టుకునే పార్టీకే మద్దతు ఇవ్వాలని, వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యకు అందరూ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

విస్తృతంగా ఎన్నికల ప్రచారం

నందవరం: మండలంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. శనివారం మండల కేంద్రంతో పాటు హాలహర్వి, సోమలగూడూరు, ముగతి, నదికై రవాడి, పోకలదిన్నె, కే.పేట, ఇబ్రహీంపురం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని సోమలగూడూరు గ్రామంలో ఉపాధి కూలీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మేనిఫెస్టోపై వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శివారెడ్డిగౌడ్, వెంకటేష్‌రెడ్డి, చాంద్‌బాషా, నాగరాజు తదితరులు అవగాహన కల్పించారు. సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు (ఎమ్మెల్యే, ఎంపీ) ఫ్యాన్ గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జైపాల్‌రెడ్డి, నాగరాజు, రామచంద్రరెడ్డి, వెంకటేష్, ప్రకాష్‌రెడ్డి, రాఘవరెడ్డి, ఎల్లాగౌడ్, రమేశప్పగౌడ్, మీసాల సంపత్‌గౌడ్, నాగరాజు, నరసింహులు, రాముడు, హనుమంతు పాల్గొన్నారు.



నందవరంలో ఎన్నికల ప్రచారం చేపట్టిన శివారెడ్డిగౌడ్, వైఎస్సార్‌సీపీ నాయకులు

టీడీపీ నేతల మాయ మాటలు నమ్మొద్దు



వగరూరులో రోడ్డుషోలో ప్రసంగిస్తున్న వై.ధరణీధర్‌రెడ్డి

మంత్రాలయం: టీడీపీ నాయకుల మాయ మాటలు నమ్మవద్దని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యుడు వై.ధరణీధర్‌రెడ్డి సూచించారు. శనివారం మంత్రాలయం మండలంలోని వగరూరు, వి.తిమ్మాపురం గ్రామాల్లో రోడ్డుషో చేపట్టారు. నియోజవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఎంతగానో శ్రమిస్తున్నారని తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గానికి 6 ఎత్తిపోతల పథకాలు తీసుకురావడం జరిగిందన్నారు. ఈసారి అధికారంలోకి వస్తే పూర్తిస్థాయిలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రచారంలో పార్టీ మండల ఇన్‌చార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



ఆధునీకరించిన ఏరియా ఆసుపత్రి



రూపుదిద్దుకున్న మాతాశిశు ఆసుపత్రి



పాలిటెక్నిక్ కళాశాల

ఆదోని.. అభివృద్ధి భళా..

- రూ.475 కోట్లతో మెడికల్ కళాశాల ఏర్పాటు
- రూ.17కోట్లతో 220 పడకల స్థాయికి ఏరియా ఆసుపత్రి మార్పు
- రూ.10 కోట్లతో మాతా శిశుసంరక్షణ కేంద్రం భవనాలు, వంద పడకలకు విస్తరింపు
- రూ. 80 లక్షలతో రెండు అర్బన్ హెల్త్ సెంటర్లు నిర్మాణం
- రూ.7 కోట్లతో పాలిటెక్నిక్ కళాశాల
- రూ.10 కోట్లతో ఉర్దూ జూనియర్ కళాశాల, హాస్టల్ నిర్మాణం

ఆదోనిటౌన్: ఆంధ్రా ముంబాయిగా పేరుగాంచిన ఆదోని నాలుగున్నరేళ్ల క్రితం వరకు అభివృద్ధికి దూరంగా నిలిచిపోయింది. కనీస వసతులు లేక, వైద్యం అందక, తాగునీటి ఇక్కట్లు.. అనేక సమస్యలతో ప్రజలు సతమతమయ్యేవారు. అయినా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. 2019 తరువాత అభివృద్ధి జోరందుకుంది. అత్యాధునిక వసతులతో రెండు ప్రభుత్వ వైద్యశాలలను రూపుదిద్ది, వైద్యులు, సిబ్బంది నియమించారు. ఇంటింటికీ కుళాయి, వీధుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, పలు వీధుల్లో బీటీ రోడ్లు వేశారు. ఇక ఆధునిక లైటింగ్ వ్యవస్థతో పట్టణం వెలుగులీనేలా తీర్చిదిద్దారు. మొత్తం పట్టణంలోని 42 వార్డుల పరిధిలో రూ.53,43,42,000తో 158 అభివృద్ధి పనులు చేపట్టడంతో ప్రజలు సంతోషంగా ఉన్నారు.

పట్టణంలో అభివృద్ధి పనులు ఇలా..

- → రూ.475 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణం
- → ఈ ప్రాంత విద్యార్థుల కోసం రూ.7కోట్లతో పాలిటెక్నిక్ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటు.
- → మైనార్టీ విద్యార్థుల కోసం రూ.10కోట్లతో ఉర్దూ జూనియర్ కళాశాల, హాస్టల్ నిర్మాణం
- → ఏరియా ప్రభుత్వాసుపత్రిని 220 పడకలకు విస్తరించి రూ.17 కోట్లతో ఆధునికంగా తీర్చిదిద్దారు.
- → మాతా శిశుసంరక్షణ కేంద్రంలో రూ.10 కోట్లతో వంద పడకలతో నూతన భవనం నిర్మాణం.
- → రెండు అర్బన్ సెంటర్లను రూ.80 లక్షలతో ఏర్పాటు చేశారు.
- → 2021–22లో ఎంపీ నిధులు రూ.50 లక్షలతో పనులు
- → 2020–21లో మొదటి విడతగా 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.7,11,64,000 36 అభివృద్ధి పనులు.
- → రెండో విడత కింద రూ.6,46,59,000తో 31 అభివృద్ధి పనులు జరిగాయి.
- → 21–22లో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.3,48,14,000తో 24 అభివృద్ధి పనులు చేపట్టారు.
- → 2022–23లో జనరల్ ఫండ్స్ ద్వారా రూ.2.60 కోట్లతో 34 అభివృద్ధి పనులు చేశారు.
- → 2022–23లో రూ.33 కోట్లతో పాత బస్టాండు సర్కిల్‌లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమిపూజ చేశారు.
- → 2023–24లో జనరల్ ఫండ్స్ ద్వారా రూ.1,83,5,000తో 31 అభివృద్ధి పనులు
- → 2023–24లో అమృత్–2.0 పథకం కింద రూ.2.44 కోట్లతో ఇంటింటికీ కుళాయి కనెక్షన్, వాడవాడలా తాగునీటి పైపులైన్‌లు వేశారు.



నారాయణ కాలేజ్ వద్ద డ్రైనేజీలతో కూడిన సీసీ రోడ్డు నిర్మించిన దృశ్యం



మహాయోగి లక్ష్మమ్మవ్వ కాలనీలో బీటీ రోడ్డు వేసిన దృశ్యం



నిర్మాణంలో మెడికల్ కళాశాల భవనాలు



ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టారేణుక

మీ ఆడబిడ్డగా ఆదరించండి

- టీడీపీ మోసపు హామీలు నమ్మొద్దు
- ఎమ్మిగనూరులో రోడ్‌షోలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టారేణుక

ఎమ్మిగనూరుటౌన్: మీ ఆడబిడ్డగా ఆదరించి గెలిపించండి...పట్టణాభివృద్ధికి కృషి చేసి పట్టణ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా..ముందుండి మీ సమస్యలు పరిష్కరిస్తా అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టారేణుక పట్టణ ప్రజలను కోరారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల్లో రోడ్‌షో నిర్వహించారు. స్థానిక శివన్న నగర్‌లో ప్రారంభమైన రోడ్‌షో సోగనూరు రోడ్డు, తేరుబజారు, లక్ష్మీపేట, సంజీవనగర్, మాలకొండయ్య ఆస్పత్రి, కమిటీ రోడ్డు, మాలగేరి, ఎంఎస్ నగర్, ఎల్లమ్మ బీడు వరకు కొనసాగగా ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. ఆయా వార్డుల ప్రజలు బ్రహ్మరథం పట్టి ఆమెకు నుదుట బొట్టు పెట్టి, పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. రోడ్‌షోలో ఆమె మాట్లాడుతూ బూటకపు హామీలు ఇచ్చే చంద్రబాబు నమ్మి మోసపోవద్దన్నారు. ఐదేళ్ల పాటు అవినీతికి ఆస్కారం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ద్వారా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకే జమ చేసిన సీఎం వైఎస్ జగనన్నకు ఈఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని కోరారు.

పట్టణ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతా..

పట్టణంలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కారానికి అధికారులను తానే వెంటబెట్టుకొని వచ్చి శాశ్వత పరిష్కారం చూపుతానని బుట్టా రేణుక హామీ ఇచ్చారు. టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుతో పాటు యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించే జగనన్న పాలనకు మరో సారి అవకాశం కల్పిస్తే మరో ఐదేళ్లు సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతాయన్నారు. సీఎం వైఎస్ జగనన్న ఆశీస్సులు, పెద్దాయన, స్థానిక ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి సంపూర్ణమద్దతు తనకు ఉందని పట్టణంలోని చేనేతలతో పాటు అన్ని కులాల వారు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు సోమవారం జరుగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. రాష్ట్ర వీరశైవ లింగాయత్, కాప్‌నెట్ వర్క్ చైర్మన్లు రుద్రగౌడ్, మాచాని వెంకటేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్, మున్సిపల్ కౌన్సిలర్లు అమాన్, శివప్రసాద్, వి.పద్మావతి, సునీల్‌కుమార్, అబ్రార్, కోటకొండ నరసింహులు, యు.పద్మ, విశ్వనాథ్ రమేష్, కె.విశ్వనాథ్, పాలశ్రీనివాసరెడ్డి, నాగేషప్ప, అంపమ్మ, సిద్దా శ్రావణి, చెన్నమ్మ, బీఎస్ నాగరాజు,మాధవస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం

- పకడ్బందీగా చర్యలు చేపడుతున్నాం
- రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలి
- ఓటర్ హెల్ప్‌లైన్ ద్వారా విలువైన సమాచారం
- ఆదోని ఎన్నికల అధికారి, సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ



పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలపై అధికారులకు సూచనలిస్తున్న సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ

ఆదోని రూరల్: ఈనెల 13వ తేదీన జరగబోయే ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామని ఆదోని ఎన్నికల అధికారి, సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ తెలిపారు. శనివారం పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను తనిఖీ చేశారు. ఆదివారం జరగబోయే డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లపై క్షేత్ర స్థాయిలో పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గంలో 256 పోలింగ్ కేంద్రాలు అందులో రూరల్‌లో 97, అర్బన్‌లో 159 కేంద్రాలు ఉన్నాయన్నారు. పోలింగ్ రోజుకు 35 మంది వీడియో గ్రాఫర్లు, ఒక పోలింగ్ కేంద్రానికి ఒక పీఓ, ఇద్దరు ఏపీఓలు, ఇద్దరు ఓపీఓ సెక్యూరిటీ బందోబస్తు చొప్పున ఆరుగురు సిబ్బంది రిజర్వుల్లో కలిపి 256 పోలింగ్ కేంద్రాలకు గానూ 1800 మంది పీఓ, ఏపీఓ, ఓపీఓలను ఏర్పాటు చేశామన్నారు. 256 మంది బీఎల్‌వోలు, 28 మంది సెక్టార్ ఆఫీసర్లు, ముగ్గురు బీఈఎల్ ఇంజినీర్స్, సమస్యాత్మక ప్రాంతాల్లో 49 మంది మైక్రో అబ్జర్వర్లు, 30 మంది ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ వలంటీర్లు, ఎన్నిలక విధులకు సంబంధించి 100 మంది, మెడికల్ స్టాఫ్ 250 మంది సిబ్బందిని నియమించామని వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని, వీల్ చైర్స్ అందుబాటులో ఉంచామని చెప్పారు. వీటితో పాటు ప్రతి పోలింగ్ కేంద్రంలో మౌలిక సదుపాయాలైన తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, షామియానా ఏర్పాటు చేశామన్నారు. ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా విలువైన సమాచారం ఓటర్లకు అందజేస్తామన్నారు. ఓటర్లకు ఓటర్ స్లిప్పులు ఈ యాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. అలాగే ఓటర్ పోలింగ్ కేంద్రం పేరు, నంబర్, సీరియల్ నంబర్, తదితర సమాచారం ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా పొందవచ్చని పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన..

పట్టణంలోని పలు మోడల్ పోలింగ్ కేంద్రాలైన కిడ్డీస్ స్కూల్, సెయింట్ జోసెఫ్ స్కూల్, బాలికల కళాశాల, స్కూల్‌లో బారికేడ్లు, ర్యాంపు, తాగునీరు, పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన నమూనాను పరిశీలించారు.

పోలింగ్‌కు ముమ్మర ఏర్పాట్లు

ఎమ్మిగనూరుటౌన్: నియోజకవర్గ పరిధిలో సోమవారం జరుగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు ముమ్మర ఏర్పాట్లను అధికారులు చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో పోలింగ్ సిబ్బందికి ఈవీఎంల పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పట్టణంతో పాటు ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం మండలాల్లోని పోలింగ్ బూత్‌లకు సిబ్బందితో పాటు ఈవీఎంలను తీసుకెళ్లెందుకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందుల్లేకుండా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి చిరంజీవి నేతృత్వంలో తగిన సౌకర్యాలను చేపట్టారు.

ప్రశాంత పోలింగ్‌కు చర్యలు

ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో 2,47,752 మంది ఓటర్లు సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. నియోజకవర్గ పరిధిలో 272 పోలింగ్ బూత్‌లుండగా అందులో 311 మంది పీఓలను, 311మంది ఏపీఓలను, 1140 మంది ఓపీఓలను నియమించినట్లు ఆర్‌ఓ చిరంజీవి తెలిపారు. నియోజకవర్గంలో 33 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుండగా 2 అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటిలో ప్రశాంత పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు.

ఎమ్మిగనూరుటౌన్: నియోజకవర్గంలో ప్రశాంత ఓటింగ్ నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిరంజీవి, డీఎస్పీ సీతారామయ్య తెలిపారు. శనివారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని సీఐలు, ఎస్ఐలు పలు శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రశాంత ఓటింగ్‌కై గుజరాత్ నుంచి రెండు కంపెనీల పారామిలటరీ దళాలు, కర్ణాటక రాష్ట్ర నుంచి వంద మంది ,జిల్లా నుంచి వచ్చిన పోలీసులు, స్థానిక సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

పట్టణంలోని పలు పోలింగ్ బూత్‌లను రిటర్నింగ్ అధికారి చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి శనివారం పరిశీలించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

కౌతాళం: మండలంలోని గోతులదొడ్డి గ్రామానికి చెందిన జనసేన, టీడీపీకి చెందిన పది కుటుంబాలు శనివారం వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేరారు. గోతులదొడ్డి గ్రామానికి చెందిన చూడి నరసప్ప, ఎద్దులదొడ్డి మాడిగిరి రామయ్య, ఉలుగుంచి దుర్గయ్య, మేలిగేరి తమ్మయ్య, బండమీద దుర్గయ్య, రమేష్, దిబ్బయ్య గారి భీమయ్య కుటుంబాలు పార్టీలో చేరాయి.



పార్టీలో చేరిన గోతులదొడ్డి వాసులు

వైఎస్సార్ సీపీలో చేరిక

నందవరం : నందవరం మండల కేంద్రంలోని 5 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. శనివారం మండల కేంద్రంలోని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శివారెడ్డిగౌడ్ నేతృత్వంలో ఆ గ్రామానికి చెందిన 5వ వార్డు టీడీపీ నాయకులు చిన్న అంజినేయులు, పరుశరాముడుతో పాటు మరి కొందరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.